# నిరుద్యోగులకు ATC సెంటర్ ద్వారా తక్కువ కాలంలోనే జాబ్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** 10వ తరగతి పాసై ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లు చదువుకోలేని విద్యార్థులకు ఏటీసీ సెంటర్ ద్వారా తక్కువ కాలంలోనే ఉద్యోగాలు వస్తాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల స్కిల్స్ వెలికితీసేందుకే ఏటీసీ సెంటర్లు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. -2 లో


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 6 మే 2025 పేజీలు 8


# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. "ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే -2 లో

# ఆర్టీసీ సమ్మె వద్దు

## ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ

- సమ్మెకు సిద్ధమవుతున్న ఉద్యోగులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం బహిరంగ లేఖ
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ
- పీఆర్సీ, డీఏ, ఆర్పీఎస్ బాండ్లు చెల్లించామని గుర్తుచేసిన యాజమాన్యం
- సమ్మె సంస్థకు, ఉద్యోగులకు నష్టం చేకూరుస్తుందని, విరమించుకోవాలని విజ్ఞప్తి
- సమ్మె పేరుతో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) సిబ్బంది సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, సంస్థ యాజమాన్యం ఉద్యోగులను ఉద్దేశించి ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. సమ్మె ఆలోచనను విరమించుకోవాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వ, ఆర్టీసీ ఆర్థిక పరిస్థితులను వివరిస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగుల పట్ల బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. -2 లో




## టెర్రరిస్టులు పర్యాటకులను

# కాల్చి చంపితే..

## నక్సలైట్లు అమాయకులను కాల్చి చంపుతున్నరు

**హైదరాబాద్ పెన్ పవర్:** మావోయిస్టులపై బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. పహల్గాంలో టెర్రరిస్టులు పర్యాటకులను కాల్చి చంపితే.. ఇక్కడ మావోయిస్టులు అమాయక ప్రజలను కాల్చి చంపేస్తున్నరని విమర్శించారు. శాంతి చర్చలు జరపాలన్న మావోయిస్టులపై ప్రతిపాదనపై కూడా ఆయన మండిపడ్డారు. తుపాకులతో అడవిలో ఉన్నవారితో శాంతి చర్చలు ఎలా జరుపుతారని ప్రశ్నించిన బండి.. ఇకనైనా నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలిస్తేనే శాంతి చర్చలు జరుపుతామని.. లేదంటే ఎలాంటి చర్చలు ఉండవని కుండబద్దలు కొట్టారు. ఎంతో మంది రాజకీయ నాయకులను నక్సలైట్లు కాల్చి చంపారని ఫైర్ అయ్యారు. మావోయిస్టు సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు ఏం సాధించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం (మే 5) పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో కేంద్ర మంత్రి బండి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర -2 లో





# మీరు తెలంగాణ అందాలు చూడండి

## మే 15న పోచంపల్లికి మిస్ వరల్డ్-2025 పోటీదారులు




**హైదరాబాద్ పెన్ పవర్:** మిస్ వరల్డ్-2025 అందాల పోటీలు తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జరనున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతిని మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు చూపించాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది. ఇందులో భాగంగా.. మిస్ వరల్డ్-2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్?పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు -2 లో

## టెర్రరిస్టులు పర్యాటకులను కాల్చి చంపితే.. నక్సలైట్లు అమాయకులను కాల్చి చంపుతున్నరు

- మొదటి పేజి తరువాయి
ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే కాంగ్రెస్ సర్కార్ కూడా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నామమాత్రంగా కుల గణన సర్వే చేసిందని.. ఈ సర్వేలో బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగణన ద్వారా బీసీలకు సముచిత న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.

## మీరు తెలంగాణ అందాలు చూడండి

- మొదటి పేజి తరువాయి
అందుకుంది. పోచంపల్లిని యునెస్కో "ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామం"గా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి, వారసత్వానికి సజీవ మ్యూజియం.

మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టై-అండ్-డై ప్రక్రియను అనుభవిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో మాట్లాడుతారు. హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని ప్రత్యక్షంగా వీక్షిస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక-సాంస్కృతిక వారసత్వం యొక్క అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది.

మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి యొక్క శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ మరియు సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల యొక్క శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉంటుంది. -చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

## నిరుద్యోగులకు ATC సెంటర్ ద్వారా తక్కువ కాలంలోనే జాబ్స్

- మొదటి పేజి తరువాయి
మందమర్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌ను ఎంపీ వంశీ సోమవారం (మే 5) సందర్శించారు. ఆ తర్వాత మంచిర్యాల కలెక్టరేట్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ(TASK)కేంద్రాన్ని పరిశీలించారు. ఏటీసీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సౌజన్యంతో జిల్లా వ్యాప్తంగా నాలుగు ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాలుగు ఏటీసీ సెంటర్ల ద్వారా సంవత్సరానికి 1000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసించినప్పుడే తమ లక్ష్యాన్ని సాధించవచ్చని సూచించారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందని.. షాట్ టర్మ్ కోర్స్?లు తీసుకుంటే గోల్ రీచ్ కాలేరని అన్నారు. కాగా, టాటా గ్రూప్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్?లో ఆరు బ్రాంచీలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఏటీసీ సెంటర్?లో రెండు ఏండ్ల పాటు విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కల్పించనున్న టాటా టెక్నాలజీ ఇండస్ట్రీస్.

# ఆర్టీసీ సమ్మె వద్దు

- మొదటి పేజి తరువాయి
సంస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను లేఖలో ప్రస్తావిస్తూనే, ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అందిస్తున్న నిబద్ధతతో కూడిన సేవల వల్లే టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి బాటలో పయనిస్తోందని పేర్కొంది. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను ఇప్పటికే అందించినట్లు గుర్తు చేసింది. అలాగే, ఆర్పీఎస్-2013 బాండ్లకు సంబంధించిన రూ. 280 కోట్లను కూడా చెల్లించినట్లు తెలిపింది. గత మూడున్నరేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్న విషయాన్ని కూడా లేఖలో ప్రస్తావించింది. టీజీఎస్ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి ఉద్యోగులందరికీ తెలిసిందేనని, ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటున్న తరుణంలో సమ్మె చేయడం వల్ల సంస్థతో పాటు ఉద్యోగులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసింది. 2019లో జరిగిన సమ్మె, ఆ తర్వాత వచ్చిన కోవిడ్ మహమ్మారి వల్ల ఆర్టీసీ మనుగడే ప్రమాదంలో పడిందని గుర్తు చేసింది. ఉద్యోగుల సమష్టి కృషితోనే ఆ సంక్షోభాల నుంచి బయటపడి, ప్రజల ఆదరణ పొందుతున్నామని, ఈ సమయంలో సమ్మె చేయడం సరికాదని హితవు పలికింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుబడి ఉందని లేఖలో స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారని పేర్కొంది. తల్లిలాంటి ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని, కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెప్పే మాటలకు ప్రభావితం కావద్దని సూచించింది. సమ్మెకు వెళితే సంస్థతో పాటు ఉద్యోగులకు కూడా తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించింది. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తు చేసింది.

# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?

- మొదటి పేజి తరువాయి
సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం." అని రేవంత్‌రెడ్డి అన్నారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ. 2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

# పెళ్లి దావత్‌లో రొటీల కోసం కొట్లాట.. ఇనుపరాడ్లు, హాకీ స్టిక్స్‌తో పొట్టుపొట్టు కొట్టుకున్నరు

**హైదరాబాద్ పెన్ పవర్:** పెళ్లి దావత్‌లో గొడవ..డ్యాన్సులు, బరాత్‌లతో ఆనందంగా సాగాల్సిన పెళ్లి వేడుక అంతలోనే రణరంగంలా మారింది. వచ్చిన బంధువులంతా రెండు గ్రూపులుగా విడిపోయి తన్నుకున్నారు. కర్రలు, హాకీస్టిక్స్, బ్యాట్లు, ఇనుప రాడ్లు ఇలా చేతికి దొరికిన వస్తువులతో తలలు పగలగొట్టుకున్నారు. పెళ్లి బాజా మోగాల్సిన ఇంట్లో చావు బాజా మోగింది. యూపీలోని అమేథీ సమీపంలో సారాయ్ హృదయ్ షా అనే గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఆదివారం(మే5) తెల్లవారు జామున విందులో తందూరీ రోటీ కోసం మొదలైన గొడవలో రవి, ఆశిష్ అనే ఇద్దరు యువకులను కొంతమంది వ్యక్తులు హత్య చేశారు. ఈ ఘర్షణలో పెళ్లికి వచ్చిన అతిథుల తీవ్రగాయాలయ్యాయి.




స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పెళ్లిలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్‌లో తందూరి రోటీల కోసం గొడవ ఏకంగా ఇద్దరు ప్రాణాలు తీసింది. వరుడి బంధువు, అతని స్నేహితులు, మృతులు ఆశీష్, రవిరోహిత్ మధ్య జరిగిన వాగ్వాదం ముదిరి ఇనుపరాడ్లు, కర్రలు, హాకీ స్టిక్స్ తో కొట్టుకున్నారు. గ్రూపులుగా విడిపోయి చితకొట్టుకున్నారు. పెళ్లి ఇల్లు కాస్త రణరంగంలామారింది. ఆశీష్, రవిరోహిత్ లకు తీవ్రగాయాలు కావడంతో చనిపోయారు. కొంతమంది బంధువులు గాయపడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు మొత్తం 13మందిపై కేసు నమోదు చేశారు. నిందితులకోసం గాలిస్తున్నారు. వీరిలో ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేశారు.

ఎంతకు తెగించార్రా: గల్ఫ్‌కు పంపిస్తామంటూ

## ఏకంగా ఎమ్మెల్యేకే ఫోన్ కాల్




**హైదరాబాద్ పెన్ పవర్:**గల్ఫ్ దేశాలకు పంపిస్తామంటూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న ట్రావెల్స్ దందా గుట్టు రట్టయ్యింది.. గల్ఫ్ కు పంపిస్తామంటూ ఏకంగా ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కే ఫోన్ చేయడంతో ఈ దందా బయటపడింది. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మడలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. స్థానిక రంగపేట గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి ఓ యువతిని నియమించుకొని ఈ అక్రమ దందా చేపట్టినట్టు తెలిపారు పోలీసులు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జంబిగద్దె ప్రాంతంలో అనుమతి లేకుండా లక్ష్మి గల్ఫ్ ట్రావెల్స్ పేరుతో అక్రమ దందా నిర్వహిస్తున్నాడు నవీన్.యువతి ద్వారా అమాయక ప్రజలకు ఫోన్లు చేసి విదేశాలకు పంపిస్థానని.. డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు నవీన్. ఈ క్రమంలో సదరు యువతీ ఓ ఎమ్మెల్యే అదిశ్రీనివాస్ కు ఫోన్ చేసి గల్ఫ్ పంపిస్తానని నమ్మబలికింది.. ఎమ్మెల్యే తనకెందుకు ఫోన్ చేశావని అడగగా ఆ యువతి ఎమ్మెల్యే పైనే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఉదంతంపై ఎమ్మెల్యే ఎస్పీకి సమాచారం అందించగా... ఆదివారం ( మే 4 ) ట్రావెల్స్ పై దాడి చేశారు. నవీన్ నిర్వహిస్తున్న ట్రావెల్స్ కు ఎలాంటి అనుమతి లేదని గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## హైదరాబాద్ కు చేరుకున్న మిస్ వరల్డ్ పోర్చుగల్ మరియా అమేలియా బాప్టిస్టా




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో 72వ మిస్ వరల్డ్ వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే.. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో 31న జరగనున్న ఈ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ప్రపంచం నలుమూలల నుంచి ఈ పోటీల్లో పాల్గొనేందుకు అందగత్తెలు హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. తాజాగా మిస్ వరల్డ్ పోర్చుగల్ మరియా అమేలియా బాప్టిస్టా హైదరాబాద్ కు చేరుకున్నారు. సోమవారం ( మే 5 ) హైదరాబాద్ కు చేరుకున్న బాప్టిస్టా హైటెక్ సిటీలోని ట్రైడెంట్ లో సందడి చేశారు. ఇండియాకు రావడం ఇదే ఫస్ట్ టైం అని.. తెలంగాణాలో వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తానని అన్నారు బాప్టిస్టా.బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ కోసం కృషి చేస్తానని.. ఫండ్ రైజింగ్ చేసి పేద విద్యార్థులకు సాయం చేస్తానని అన్నారు బాప్టిస్టా. మొదటిసారి మిస్ వరల్డ్ పోటీలకు ఎంపికవ్వడం ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్, దానివల్ల జరిగే నష్టాలు, ప్రజల్లో అవేర్నెస్ కల్పించడం గురించి మిస్ వరల్డ్ స్టేజ్ పై మాట్లాడుతానన్నారు బాప్టిస్టా.

# అమల్లోకి రైల్వే కొత్త రూల్.. ఇన్నాళ్లూ ఫైన్‌తో సరిపెట్టారు.. ఇకపై రైలు నుంచి దించేస్తారు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** రైలు ప్రయాణికులకు భారత రైల్వే శాఖ ముఖ్య గమనిక చేసింది. వెయిటింగ్ లిస్ట్ టికెట్?తో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణిస్తే భారీ జరిమానాతో పాటు రైలు నుంచి నిర్ధాక్షిణ్యంగా దింపేయడం జరుగుతుందని రైల్వే ప్రకటించింది. టికెట్ ఖాయం చేసుకుని ప్రయాణం చేస్తున్న రైలు ప్రయాణికులకు అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ స్పష్టం చేసింది.
ఇప్పటికీ కొందరు రైలు ప్రయాణికులు టికెట్ కన్ఫార్మ్ కాకపోయినప్పటికీ వెయిటింగ్ టికెట్?తో రిజర్వ్ కోచ్?ల్లో ప్రయాణం చేస్తుంటారు. టికెట్ బుక్ చేసుకున్నారు కాబట్టి వెయిటింగ్ టికెట్?కు కూడా ఎంతో కొంత చట్టబద్ధత ఉంటుందనే నమ్మకం వీళ్లది. టీటీ వచ్చినా ఆ టికెట్ చూపించి ఫైన్ అమౌంట్ కట్టి హాయిగా ప్రయాణం చేస్తుంటారు.
రైల్వే తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం ఇకపై ఇలా ప్రయాణించడం కుదరదు. రిజర్వ్ కోచుల్లో టికెట్ కన్ఫార్మ్ కాకుండా ప్రయాణం చేస్తే ఫుల్ టికెట్ ఫేర్?తో పాటు ఫైన్ కట్టాల్సి ఉంటుంది. రైలు నుంచి దించేసే అధికారం ట్రైన్ టికెట్ ఎగ్జామినర్?కు (%ు౧జు%) ఉంది. మే 1, 2025 నుంచి రైల్వే తీసుకున్న ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని రైల్వే శాఖ సూచించింది. ఏతావాతా చెప్పొచ్చేదేంటంటే.. రిజర్వ్ సీట్లలో ప్రయాణించే అర్హత కన్ఫర్మ్ టికెట్స్ ఉన్న ప్రయాణికులకు మాత్రమే ఉంటుంది.
ఇక.. తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక ఏంటంటే.. వేసవి సెలవులకు తిరుపతి వెళ్లే యాత్రికుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో చర్లపల్లి, తిరుపతి మధ్య 16 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మే 7 నుంచి జూన్?25వ తేదీ వరకు చర్లపల్లి నుంచి 8 ప్రత్యేక రైళ్లు నడుస్తాయని తెలిపింది. ప్రతి రోజూ సాయంత్రం 6.50 గంటలకు స్పెషల్?ట్రైన్ బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.55 గంటలకు తిరుపతి చేరుకుంటుందని వెల్లడించింది.
అలాగే మే 8 నుంచి స్పెషల్ ట్రైన్లు అందుబాటులో ఉంటాయి. ప్రతిరోజూ సాయంత్రం 4.55 గంటలకు స్పెషల్‌ట్రైన్‌తిరుపతి నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చర్లపల్లి చేరుకుంటుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైళ్లు జనగామ, కాజీపేట, వరంగల్, నెక్కొండ, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయని స్పష్టం చేశారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్?కోచ్?లు అందుబాటులో ఉంటాయన్నారు.

# అమెరికాకు కేసీఆర్ ఫ్యామిలీ! పాస్ పోర్టు రెడీ చేసుకున్న మాజీ సీఎం

ఈ నెల 16న వెళ్లనున్న ఎమ్మెల్సీ కవిత
22వ తేదీ తర్వాత మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆ ర్ ఫ్యామిలీ అమెరికా వెళ్లేందుకు సిద్ధమవు తోంది. వివిధ పనుల మీద వాళ్లు అమెరికా వెళ్లనున్నారు. హిమాన్షు గ్రాడ్యుయేషన్ డే కోసం గులాబీ బాస్ అమెరికా వెళ్లారని తెలుస్తోంది. ఇందుకోసం కేసీఆర్, తన సతీమణి శోభతో కలిసి ఈ ఏడాది ఫిబ్రవరిలో సికింద్రాబాద్ పాస్ పోర్టు కార్యాలయానికి వెళ్లారు. డిప్లమాట్ పాస్ పోర్టును జనరల్ కేటగిరీకి మార్చుకున్నారు. ఆతర్వాత ఇటీవలే గచ్చిబౌలిలోని అమెరికా కాన్సులేట్ కు వెళ్లి వీసా కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్ కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య ప్రస్తుతం అమెరికాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. వాళ్లను చూసేందుకు, కొద్ది రోజుల పాటు గడిపేందుకు కేసీఆర్ తన సతీమణి శోభతో కలిసి అమెరికా వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే హిమాన్షు గ్రాడ్యుయేషన్ డేకు వెళ్లారని ఓ వైపు ప్రచారం జరుగుతుండగా.. అది సరికాదని హిమాన్షు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేందుకు ఇంకా సమయం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కేసీఆర్ అమెరికా టూర్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### 22 తర్వాత కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఈ నెల 22వ తేదీ తర్వాత అమెరికా వెళ్లబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాసెస్ దాదాపు పూర్తయింది. ఇటీవలే జిమ్ లో వర్కవుట్ చేస్తూ స్వల్పంగా గాయపడ్డ కేటీఆర్ ప్రస్తుతం రెస్టు లో ఉన్నారు. జూన్ 2వ తేదీన అమెరికాలో ప్రవాస తెలంగాణ వాసులు నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు.

### 16న ఎమ్మెల్సీ కవిత

ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో? ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న కవిత విదేశీ పర్యటన కోసం ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు.

# ఎండాకాలంలో చెమట కామన్ కదా.. మరి వాసన రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?



**హైదరాబాద్ పెన్ పవర్:**వేసవి అనగానే ముందుగా అందరినీ ఇబ్బంది పెట్టే సమస్య ఉక్కపోత, చెమట, ఉక్కపోత నుంచి కాపాడుకోవాలంటే చల్లగా ఉన్న ప్రదేశంలో కొంత సేపు ఉంటే సరిపోతుంది. కానీ చెమటను మాత్రం నివారించలేరు. కొంత మందికి చల్లని ప్రదేశంలో ఉన్నా చెమటలు వస్తూనే ఉంటాయి. చెమటతో పాటు శరీరం నుంచి దుర్వాసన కూడా. ఇది ఇంకా ఎక్కువ ఇబ్బంది పెడుతుంది. అందుకే వేసవి అనగానే చాలామంది చిరాకు పడుతుంటారు. మరి ఈ చెమట నుంచి ఎలా బయట పడాలి? ప్రతీ మనిషి శరీరంలో సుమారు రెండు నుంచి నాలుగు మిలియన్ల స్వేదగ్రంథులు ఉంటాయి . ఇవి చర్మం కింద ఉండే డెర్మిస్ పొరలో ఉంటాయి. గ్రంథుల నుంచే చెమట వస్తుంది. అయితే ఎండాకాలంలో గాలిలో ఉండే ఎక్కువ వేడి కారణంగా శరీర ఉష్ణోగ్రత ఉండాల్సిన దానికంటే పెరిగిపోతుంది. దాన్ని చల్లబరిచేం దుకు చెమట ఎక్కువగా ఏర్పడుతుంది.

**మంచిదే కానీ..**

నిజానికి చెమట రావడం వల్ల నష్టమేమీ లేదు. ఇది శరీరానికి, ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరంలోని ఉష్ణోగ్రతను నియంత్రించే విధానం. ఎండకు, ఎక్కువ వేడికి చర్మం ఎండిపోకుండా ఉంచేందుకే చెమట వస్తుంది. కానీచెమటతో పాటు వచ్చే దుర్వాసనే కాస్త ఇబ్బంది పెట్టే విషయం. సాధారణంగా చెమటలో నీరు, అమోనియా, ఆమ్ల లవణాలు, క్లోరైడ్స్ లాంటివి ఉంటాయి. వీటికి ఎటువంటి దుర్వాసన ఉండదు. కానీ చెమట ఎండిపోయిన తర్వాత శరీరంపై ఉన్న బ్యాక్టీరియాతో ఈ ఆమ్లాలు చేరడం పల్ల చెమట దుర్వాసన వస్తుంది.

సాధారణంగా వచ్చే చెమటతో పాటు మనం తీసుకునే ఆహారం వల్ల కూడా చెమట ఇంకా పెరుగుతుంది. మసాలాలు ఎక్కువగా ఉండే పదార్థాలు తినడం, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీంతోపాటు. వెలుల్లి. నాన్ వెజ్ తినడం. వల్ల చెమటలో దుర్వాసన పెరుగుతుంది. అందుకే ఎండాకాలంలో వేడిని పెంచే పదార్థాలు, మాంసాహారం తగ్గిస్తే మంచిది.

**శుభ్రత అవసరం**

వేసవిలో చెమట నుంచి, దుర్వాసన నుంచి బయటపడాలంటే ముందుగా వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అందుకే రోజుకి రెండు మూడుసార్లు స్నానం చేయాలి. అలాగే స్నానం చేసేటప్పుడు స్క్రబ్బర్? ను ఉపయోగించి శరీరాన్ని బాగా రుద్ది స్నానం చేయడం వల్ల చర్మ రంధ్రాలు తెరచుకొనిశుభ్రపడతాయి. ఇలా వారానికి కనీసం రెండు సార్లయినా చేయాలి.

లాగే కొన్ని పుదీనా ఆకులను నీటిలో కలిపి స్నానం చేస్తే ఆ రోజంతా చర్మం తాజాగా ఉంటుంది. దాంతో చెమట పట్టినా దుర్వాసన రాదు. అలాగే స్నానం చేసిన తర్వాత శరీరానికి ఆస్ట్రిజెంట్?ను రాయాలి. ఆస్ట్రిజెంట్ ను అప్లై చేయడం వల్ల చర్మం మీద ఉన్న అతి సూక్ష్మమైన బ్యాక్టీరియా నశిస్తుంది. అలాగే ఆస్ట్రిజెంట్ చర్మంలోకి త్వరగా ఇంకిపోయి చెమట రాకుండా కాపాడుతుంది. వీటితో పాటు నేచురల్ ఫైబర్? తో తయారు చేసిన దుస్తులనుగానీ. కాటన్ దుస్తులను గానీ వేసుకోవాలి. అప్పుడు శరీరం నుంచి వెలువడే చెమట దుర్వాసన సాధ్యమైనంత వరకు తొలగిపోతుంది. చెమటను ఎప్పటికప్పుడు పీల్చేసి చల్లబరిచే గుణాలు ఈ దుస్తులకు ఎక్కువగా ఉంటాయి. వీటికి దూరంగా వేసవిలో చెమటను తగ్గించాలంటే కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. అందులో ముఖ్యమైనవి మసాలాలు ఎందుకంటే మసాలా ఆహారం శరీర ఉష్ణోగ్రతను పెంచి - చెమటను బయటకు రప్పించడానికి కారణమవుతుంది, అలాగే కాఫీ ఎక్కువగా తీసుకోవడం వల్ల పురుషుల్లో అధికంగా టెస్టోస్టిరాన్ ఉత్పత్తి అయ్యి, చెమటకు.. దుర్వాసనకు కారణం అవుతుంది. కాబట్టి కాఫీ, టీ, కోక్ వంటి వాటిని మితంగా తీసుకోవడం మంచిది. వీటితో పాటు వెల్లుల్లి.. ఉల్లిపాయలు వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండటమే మంచిది. సాత్వికమైన ఆహారం తీసుకోవాలి... నీరు ఎక్కువగా తాగాలి..

కొంతమందికి శరీరంలోని కొన్ని ప్రదేశాల్లోనే ఎక్కువగా చెమట పడుతుంటుంది. అందులో ముఖ్యంగా బాహుమూలాలు (అండర్ ఆమ్స్?)లో ఎప్పుడూ చెమట ఉంటుంది. కాబట్టి అటువంటి ప్రదేశంలో టీట్రీ ఆయిల్? తో శుభ్రంగా తుడుచుకోవాలి. అలాగే నేచురల్ యాంటి సెప్టిక్స్ ఉపయోగించడం వల్ల శరీరంలో ఉన్న బ్యాక్టీరియాలు తొలగిపోతాయి.

టాల్కమ్ పౌడర్ ను ఉపయోగించడం, నిమ్మతొక్కతో స్నానం చేయడం వల్ల చాలా ఫలితాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రెష్ గా మార్చడమే కాకుండా చెమట దుర్వాసనను నివారిస్తాయి. వీటన్నిటితో పాటు ఎక్కువగా మంచినీళ్లు తాగటం, ఎక్కువగా పండ్లను తింటూ, చిరుతిండ్లు, వేపుళ్లు తినడం మానేస్తే మంచి ఫలితం ఉంటుంది.

# రూ. 10 కోట్ల విలువైన గంజాయి తగలబెట్టిన పోలీసులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రవ్యాప్తంగా పలు కేసుల్లో పట్టుకున్న గంజాయిని డిస్పోజ్ చేశారు పోలీసులు. భువనగిరి మండలం తుక్కాపూర్ లోని రోమా ఇండస్ట్రీస్ లో రైల్వే ఎస్పీ చందన ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం. ఈ క్రమంలో కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు ఎస్పీ చందన. 2024 నుంచి ఇప్పటి వరకు 2010.135 కేజీ లు గంజా స్వాధీనం చేసుకున్నామని.. వీటి విలువ రూ. 10 కోట్ల 5 లక్షల 6 వేల 750 ఉంటుందని వెల్లడించారు. మొత్తం 74 కేసుల్లో గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. జాతీయ రహదారులు,సెంటర్ల దగ్గర నిఘాను పటిష్టము చేశామని.. సికింద్రాబాద్ పరిధి లో 49 కేసుల్లో 1419.229 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోగా వీటి విలువ రూ.7 కోట్ల 09 లక్షల 61 వేల 450గా ఉంటుందని తెలిపారు. సికింద్రాబాద్ రూరల్ పరిధి లో 5 కేసుల్లో 100.842 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. వీటి విలువ రూ.50 లక్షల 42 వేల100గా ఉంటుందని తెలిపారు. కాజీపేట డివిజన్ లో 20 కేసుల్లో 490 .064 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోగా.. వీటి విలువ రూ.2 కోట్ల 45 లక్షల 03 వేల 200గా ఉంటుందని తెలిపారు.

## ఛార్ థామ్ యాత్ర : ఏ గుడిలో.. ఏ దేవుడిని దర్శించుకుని యాత్ర ప్రారంభించాలో తెలుసా..!

**హైదరాబాద్ పెన్ పవర్:**హిందువులు చేసే ముఖ్యమైన యాత్రల్లో చార్ ధామ్ యాత్ర ఒకటి. ఈ యాత్రలో హిందువులు నాలుగు క్షేత్రాలను దర్శించుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్? 30న కేదార్‌నాథ్ ధామ్ తలుపులు తెరచుకున్నాయి. చార్?ధామ్? యాత్ర యమునోత్రి ఆలయం దర్శనంతోనే ఎందుకు ప్రారంభం అవుతుందో తెలుసుకుందాం. . యమునోత్రి ఆలయం ఉత్తరాఖండ్‌లో యమునా నది తీరంలో ఉంది. పురాణాల్లో యమునా నదిని దేవతగా వర్ణించారు. ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం .. యమునోత్రి నది... అంటే యమునా నది మృత్యుదేవత అయిన యమరాజు సోదరి. యమునోత్రి నదిని సందర్శించి.. స్నానం చేసిన వారికి ఈ యాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలగవని.. మరణించిన తరువాత మోక్షం లభిస్తుందని నమ్ముతారు. అందుకే చార్?ధామ్? యాత్ర చేసేవారు యమునా నదిలో స్నానం చేసి.. యమునోత్రి ఆలయాన్ని సందర్శించి ప్రారంభిస్తారు. వాస్తు శాస్త్రం ప్రకారం పశ్చిమ దిక్కు నుంచి తూర్పు దిక్కుకు ప్రయాణాలు చేస్తే ఎలాంటి ఆటంకాలు ఉండవని వాస్తు పండితులు చెబుతుంటారు. చార్? ధామ్?లో యమునోత్రి ఆలయం పశ్చిమ దిక్కులో ఉంది. ముందుగా యమునోత్రి ఆలయాన్ని సందర్శించి అక్కడి నుంచి తూర్పు దిక్కుకు వెళతారు. శాస్త్రం ప్రకారం అలా చేసే ప్రయాణాలు చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. పూర్వ కాలంలో రుషులు.. సాధువులు.. దేవతలు.. మునులు రోజు యమునా నదిలో స్నానం చేసి ఆ తరువాత దిన చర్యకు శ్రీకారం చుట్టేవారని పలువురు ఆధ్యాత్మిక వేత్తలు చెబుతుంటారు. అదే సంప్రదాయం ఇప్పటికి కొనసాగుతుంది. అందుకే చార్?ధామ్? యాత్ర చేసేవారు ముందుగా యమునా నదిలో స్నానం చేసి యుమునోత్రి ఆలయాన్ని దర్శించుకుంటారు. చార్?ధామ్? యాత్ర చేసే భక్తులు ముందుగా రిజిస్ట్రేషన్? చేసుకోవాలి. ఈ యాత్రలో ఉత్తరాఖండ్? లోని నాలుగు పుణ్య క్షేత్రాలను దర్శిస్తారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్ బద్రీనాథ్ ధామ్ ఉన్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది చార్‌ధామ్‌ను సందర్శించడానికి వస్తారు. చార్ధామ్ యాత్రలో ముందుగా యమునోత్రి ఆలయాన్ని సందర్శిస్తారు.

# సంగారెడ్డిలో దారుణం.. ఇద్దరు పిల్లల్ని చంపి తండ్రి ఆత్మహత్య

- సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో దారుణం
- భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిందని మనస్తాపంతో దారుణం
- ఇద్దరు పిల్లలకు ఇంట్లో ఉరివేసిన తండ్రి




హైదరాబాద్ పెన్ పవర్:సంగారెడ్డి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామంలో తండ్రి ఇద్దరు కుమార్తెలను హతమార్చి, ఆపై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు, పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, మల్కాపూర్ గ్రామానికి చెందిన సుభాష్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వారి పేర్లు మారిన్ (13), ఆరాధ్య (10). సుభాష్ మొదట తన ఇద్దరు పిల్లలను ఇంట్లో ఉరివేసి చంపి, అనంతరం తానూ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుభాష్ భార్య కొద్ది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిందని, భార్య దూరమవడంతో మనస్తాపానికి గురైన సుభాష్ ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్–కరీంనగర్–మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్న మైందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ చూపాలని సూచించారు.



కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో రూ.6100 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు రహదారులకు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీలు వంశీ, నగేశ్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించేందుకు వేదిక వద్దకు రాగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందు కోసం ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన చేస్తుండటం సంతోషంగా ఉంది.

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒకప్పుడు వెనుకబడిన జిల్లా. రోడ్లు, రహదారుల వ్యవస్థ ఘోరంగా ఉండేది. కరీంనగర్ నుండి ఇక్కడికి గంటన్నరలోపే వచ్చాను. తెలంగాణలో ఎక్కడికైనా సరే పొద్దున్నే పోయి పని చూసుకుని మళ్లీ సాయంత్రానికి ఇంటికి రాగలుగుతున్నాం. దీనికి కారణమేంటి? ఒక్కసారి పదేళ్ల క్రితానికి, ఇప్పటికీ ఉన్న తేడాను గుర్తు చేసుకోండి. ఆదిలాబాద్ వెనుకబడిన ప్రాంతం కాదు. గత పాలకులు వెనుకబడేసిన జిల్లా. మోదీ ప్రభుత్వం వచ్చాక శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

గత 10 ఏళ్లలో మన తెలంగాణ రాష్ట్రానికే జాతీయ రహదారుల నేషనల్ హైవేస్, అభివృద్ధి కోసం 1 లక్షా 25 వేల 485 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తెలంగాణపట్ల మన మోదీ, మన గడ్కరీ ఎంత ప్రేమ ఉందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి, మోదీ ప్రధాని కాకముందు అంటే 1947 నుండి 2014 వరకు గత 67 ఏళ్లలో, 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు మాత్రమే ఉండేవి. కానీ మోదీ హయాంలో గడ్కరీ పుణ్యమా అని పదేళ్లలో 5200 కిలోమీటర్లకు పెరిగాయి. అంటే రెట్టింపు స్థాయిలో నేషనల్ హైవేస్ విస్తరించాయి. అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులు, కీలక ఎకనామిక్ కారిడార్లు, పర్యాటక ప్రోత్సాహక ప్రాజెక్టుల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. దేశ అభివృద్ధిలో తెలంగాణ ప్రత్యేకించి హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తోందంటే మౌలిక సదుపాయల కల్పనవల్లే సాధ్యమైంది.

గడ్కరీ వద్దకు ఏ ప్రతిపాదన తీసుకెళ్లినా కాదు, లేదు అనకుండా నరాజ్ చేయకుండా పనులు చేసి పంపిస్తారు. బీజేపీకే కాదు ఏ మంత్రి, ఎంపీ వెళ్లినా పనులు చేస్తారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. కోమటిరెడ్డి భోళా మనిషి. మనసులో ఉన్నది చెబుతారు. పనులు చేయించుకుని వస్తారు. ఇక్కడున్న మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. రాష్ట్ర అభివృద్ధికి మేం పూర్తి సిద్ధం. సహకరిస్తాం. అనేక సందర్భాల్లో మోదీ ఇదే మాట చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యమని చెప్పారు.

# హైడ్రాకు త్వరలో కొత్త పోలీస్ స్టేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ ను ఈ నెల 8వ తేదీ నుంచి అందు బాటులోకి రానుంది రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఇది ఏర్పాటు కానుంది,ఈ నెల 8వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

సర్కారు ఆస్తులను కాపాడే క్రమంలో అక్కడక్కడ ఆస్తులు కబ్జాలకు, ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించిన తర్వాత హైడ్రా కూల్చివేతలు చేపట్టినా, అందుకు బాధ్యులైన వారిపై అమీన పూర్, శేరిలింగంపల్లి తదితర పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు నమోదైన 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశమున్నట్లు తెలిసింది.

వీటిలో ముఖ్యంగా నార్నే సంస్థతో పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తదితరులపై నమోదైన కేసులున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు పోలీస్ స్టేషన్ లేకపోవటంతో కబ్జాలకు పాల్పడిన ఆక్రమణదారులపై హైడ్రా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించింది.

పోలీస్ స్టేషన్ అందుబా టులోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించిన హైడ్రానే నేరుగా కేసులు నమోదు చేసి, నాంపల్లి కోర్టు కాంప్లెక్స్ లో హైడ్రాకు కేటాయిం చిన ప్రత్యేక కోర్టు ముందు నిందితులను హాజరు పర్చనున్నారు.

## గార్డియన్ స్కూల్ లో 50% ఫీజు రాయితీతో అడ్మిషన్లు ప్రారంభం...!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో. జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను గార్డియన్ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ (8121266344) గల నెంబర్ కు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునః ప్రారంభించాలి అమలాపురం

**హైదరాబాద్ పెన్ పవర్:**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్ష పదవి చేపట్టిన చర్ల జగ్గిరెడ్డి తొలిసారిగా అమలాపురం ప్రెస్ క్లబ్లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మూసివేసింది.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయకుండా దళారులకు మద్దతు పలుకుతోంది. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునః ప్రారంభించాలి. కమీషన్ల కోసం అమరావతి పనులను ప్రారంభించడం కాదు. ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతుందని అన్నారు.

## పోలవరం ప్రాజెక్టు లో అంతర్జాతీయ నిపుణుల బృందం పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలవరం ప్రాజెక్టు ను సోమవారం నుంచి అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించి అక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను పరిశీలించి జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు తగు సూచనలు సలహాలు ఇవ్వనుంది.అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్జర్, జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటుగా పి పి ఏ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు, సరబ్జిత్ సింగ్ భక్షి,రాకేష్ తోతేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సి ఎస్ ఎం ఆర్ ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు.

పోలవరం ప్రాజెక్ట్ సి ఈ కే నరసింహ మూర్తి, ఎం ఈ ఐ ఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్బాబు అంగర పనుల వివరాలను నిపుణుల బృందం, అధికారులకు వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, భూమి పటిష్టత జరుగుతున్న తీరు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్టత పనులు పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి వచ్చిన నిపుణుల బృందం తొలుత జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమావేశం అయింది.

## మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబయిన భాగ్యనగరం

**హైదరాబాద్ పెన్ పవర్:** మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. వందకు పైగా దేశాల నుంచి వచ్చే అందాల భామలకు స్వాగతం చెప్పేందుకు ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్టును తీర్చిదిద్దారు. తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో విదేశీ ప్రతినిధులకు స్వాగతం పలికేందుకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. నేటి నుంచి విదేశీ ప్రతినిధుల రాక పెరగనుంది. ఇందుకోసం ఎయిర్ పోర్ట్ లో ప్రత్యేక లాంజ్ లతో పాటు, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ జరూర్ ఆనా (%వీబర్ ఎఱంఙ ఎవ్రీఖఅస్రుఋఖు%) నినాదం ప్రతి చోటా కనిపించేలా, వినిపించేలా పర్యాటకశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## జూబ్లీహిల్స్ లో "బూమ్ బూమ్"

**థాయిలాండ్ యువతితో పాటు బంగ్లాదేశ్ యువతి చేత వ్యభిచారం..**

**సర్వీస్ అపార్ట్ మెంట్ కేంద్రంగా సెక్స్ రాకెట్.**

**థాయ్ లాండ్, బంగ్లాదేశ్ నుంచి యువతులను రప్పించి దందా.**

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 9లో సర్వీస్ అపార్ట్మెంట్ లో వ్యభిచారం చేస్తూ ఇద్దరు విదేశీ యువతులు పట్టుబడ్డారు. థాయిలాండ్ యువతితో పాటు బంగ్లాదేశ్ యువతి పోలీసులకు దొరికిపోయింది. సర్వీస్ అపార్ట్ మెంట్ కేంద్రంగా సెక్స్ రాకెట్ నడుస్తోంది. బంగ్లా యువతి (23).గత డిసెంబర్ లో అక్రమంగా సరిహద్దు దాటి వచ్చింది. థాయ్ లాండ్ యువతి(30) డిసెంబర్ లో ట్రావెల్ వీసాతో స్నేహితుడి కోసం వచ్చి చెన్నై మీదుగా హైద్రాబాద్ వచ్చింది.

బ్యాంకాక్ లోని వ్యభిచార నిర్వాహకురాలి సూచనలతో నాయక్ అనే వ్యక్తి నడిపించే బ్రోతల్ హౌస్ లో వ్యభిచారం ప్రారంభించారు. బంగ్లాదేశ్ నుంచి యువతిని తెచ్చిన ఏజెంట్.. థాయ్ లాండ్ మహిళ, బ్రోతల్ హౌస్ నిర్వాహకుల మీద జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసారు.

## మహానాడుకు ఏర్పాట్లు

**ఏర్పాట్లు చేస్తున్న మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జిలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** కడప జిల్లాలో టీడీపీ మహానాడు నిర్వహించేందుకు సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను... పార్టీ అధిష్టానం అనుమతితో తెలుగుదేశం నేతలు ఎంపిక చేశారు. ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, రాంగోపాల్ రెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, వాస్తు సిద్ధాంతి జయరామిరెడ్డి కడపలో పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. చివరికి సీకే దిన్నె మండలంలోని భూములను ఎంపిక చేశారు. మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ కు స్థలాలను గుర్తించారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు. ప్రత్యేక సమావేశంలో శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను బృందానికి ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి శరవేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు జరగనుంది.

## నంగునూరు మండలంలో దర్గాపల్లి లో అకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట నియోజక వర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందివ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికారులు ఎన్యుమరేషన్ చేసి తక్షణమే సహాయం అందించాలి.

రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరుతున్నాను ముఖ్యంగా పండ్ల తోటలు, మామిడి తోట రైతులు తీవ్రంగా నష్టపోయారు.

తీవ్రమైన గాలితో కూడిన వర్షం రావడం వల్ల మామిడి పంట 1800 ఎకరాల్లో నష్టపోయింది. గత నెలలో వరుసగా ఐదుసార్లు అకాల వర్షాలు కురిసాయి.

మునుపు ఎన్నడూ చూడని విధంగా తీవ్రమైన



గాలితో వర్షం కురిసింది. దీంతో వరి, పండ్లతోటలు సహా అన్ని పంటలు నష్టపోయాయి.

తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.

## భగీరథ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా మంత్రి సవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి దీక్షకు సహనానికి ప్రతిరూపమని మంత్రి సవిత పేర్కొన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విశాఖ గాజువాక దుర్గానగర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి భగీరథ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భగీరథ మహర్షి జయంతి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మంత్రివర్యులు ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భగీరథుని యొక్క ఆశయాలను కొనియాడారు. ఆయన చేసిన కఠోర శ్రమ, చూపిన దీక్ష ఎప్పటికీ మరువలేనిదని ఆమె అన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి గారు బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో బీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందడానికి చదువు యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు ఉప్పర కులాన్ని సగరుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అక్రమ సస్పెన్షన్ లు వెంటనే ఆపాలి..



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల అక్రమ సస్పెన్షన్లు , అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్, ఆర్టీసీ డిపో సెక్రెటరీ వై డి ఆర్ స్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ శ్రీనివాసులు కు నందికొట్కూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ. 150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్ లు వెంటనే కార్మికులకు ఇవ్వాలన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు అనారోగ్య సేవలకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఆన్ కాల్ డ్రైవర్ల జీతాలు వెంటనే పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జివి .రత్నం , డి.బి. నారాయణ, హనీఫ్ , ఏ. నారాయణ , నరేష్ , సిసిఎస్ డెలిగేట్ రామస్వామి, కె .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపిన విడిసి, ఎండిసి

బుగ్గారం / జగిత్యాల పెన్ పవర్:జగిత్యాల జిల్లాలో బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా గుర్తించి సోమవారం రెవెన్యూ సదస్సులు ప్రారంభించినందులకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు, ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుగ్గారం విడిసి, ఎండిసి లు కృతజ్ఞతలు తెలిపాయి. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఇట్టి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం హర్షణీయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు ఏక తాటితో వ్యవహరించి రైతుల సమస్యలను, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భూ భారతి చట్టాన్ని తెరపైకి తేవడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం నేటి నుండి ఈ నెల 16 వరకు జరిగే రెవెన్యూ సదస్సులకు రైతులు, ప్రజలు తగిన ఆధారాలతో సహా హాజరై మీకున్న భూ సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయాలన్నారు. నిరక్షరాస్యులైన రైతులకు ఆయా గ్రామాల్లోని యువత సహకరించి దరఖాస్తులు వ్రాసి ఇవ్వాలని కోరారు. బుగ్గారం మండలంలో వందకు - వంద శాతం భూ సమస్యలు తొలగించే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎండిసి కో - కన్వీనర్ పెద్దనవేణి రాగన్న, విడిసి సభ్యులు, మాజీ ఎంపీటీసీ నగునూరి చిన్న రామాగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పెద్ద రామ గౌడ్, కోడిమ్యాల రాజన్న, పెరంభూదూరి రామకృష్ణ స్వామి, పరమాల మల్లయ్య, సిరికొండ గంగన్న, ఆకుల రాజన్న, పచ్చిమట్ల సత్తన్న తదితరులు పాల్గొన్నారు



# ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారు?

హైదరాబాద్ పెన్ పవర్:నక్సల్స్ పై నిషేధం విధించిన కాంగ్రెస్ పార్టీయే ఈరోజు నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం ఆ పార్టీ రెండు కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలనడం బాధాకరమన్నారు. తుపాకీ పట్టి చంపేటోళ్లతో చర్చలేందని ప్రశ్నించారు. దశాబ్దాలుగా నక్సల్స్ చేసిన హింసతో ఎంతో మంది చనిపోయారని, నెత్తురోడిన ఎన్నో దృశ్యాలను చూసిన ప్రొఫెసర్ హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటో చెప్పాలన్నారు. నక్సల్స్ తుపాకీ వీడి లొంగిపోవాల్సిందేనని, జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ విషయంలో హరగోపాల్, వరవరరావుసహా పౌరహక్కుల సంఘం నేతలే నక్సల్స్ కు నచ్చజెప్పాలని సూచించారు. ఈరోజు మధ్యాహ్నం కాగజ్ నగర్ నుండి కరీంనగర్ వెళుతూ మార్గమధ్యలో రామగుండంలోని ఎన్టీపీసీ వద్ద కాసేపు ఆగారు. స్థానిక బీజేపీ నేతలను కలిశారు. అనంతరం అక్కడికి వచ్చిన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం రూ.12 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేసింది. ఒక్క నేషనల్ హైవేస్ అభివృద్ధి కోసమే 1 లక్షా 25 వేల 485 కోట్లు ఖర్చు చేసినం. ఇవిగాక రైల్వేల అభివృద్ధికి రూ.32 వేల కోట్లు ఖర్చు చేసినం. వడ్ల కొనుగోలు కోసమే లక్షనర్థ కోట్ల రూపాయలదాకా ఖర్చు చేసినం. మేం ఇంత చేసినా కేంద్రం నయాపైసా ఇయ్యలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. కేంద్రం ఖర్చు చేసిన నిధులపై లెక్కా పత్రంతోసహా వివరిస్తాం. చర్చకు రావాలని కోరినా వాళ్లు రావడం లేదు.

6 గ్యారంటీలపై కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. వీటి గురించి ప్రస్తావిస్తుంటే ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తోంది. కులగణన పేరుతో డ్రామాలాడుతోంది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయనేలేదు. చేసిందల్లా సర్వే మాత్రమే. సర్వే అంటే తూతూ మంత్రంగా వెళ్లి డేటా తీసుకోవడం. రాష్ట్రంలో 50 శాతం ఇండ్లకు కూడా వెళ్లలేదు. జనాభా లెక్కలకు సర్వేకు పొంతనే లేదు. సమగ్ర కుటుంబ సర్వేకు, కుల సర్వేకు పొంతనేలేదు. కుల సర్వేతో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది. 52 శాతం జనాభా ఉంటే 46 శాతానికి కుదించింది. 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు కేటాయించి దారుణంగా మోసం చేసింది. దీనిని దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం జనగణన మాదిరిగా ఇంటింటికీ వెళ్లి కులగణన చేస్తుంది. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దబోతోంది. బీసీల వాస్తవ జనాభాను తేల్చబోతోంది.

మేం వాస్తవాలు చెబుతుంటే... ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి చర్చలు జరపాలంటూ కొత్త నాటకం మొదలు పెట్టారు. అసలు నక్సల్స్ ను నిషేధించిందే కాంగ్రెస్ ప్రభుత్వం. ఇయాళ నక్సల్స్ మెప్పు పొందడానికి కేసీఆర్, రేవంత్ రెడ్డి పోటీలు పడి పాగుడుతున్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నక్సల్స్ పై నిషేధాన్ని ఎత్తివేసే దమ్ముందా? అయినా తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతున్న వాళ్లతో చర్చలేంది? వాళ్లతో మాటలేవ్...మాట్లాడుకోవడాల్లేవ్.

ప్రొఫెసర్ హరగోపాల్, వరవరరావును అడుగుతున్నా. ఎన్నో హత్యలను, చావులను చూశారు. ఎంతో మంది అమాయకులు, పోలీసులను కాల్చి చంపడాన్ని, నెత్తురోడిన దృశ్యాలను చూశారు. మరి ఇన్ని దశాబ్దలుగా మీరు సాధించిందేమిటి? శాంతి భద్రతల సమస్యను ముఖ్యమంత్రి సామాజిక కోణంతో చూస్తామని చెప్పడం కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. అంతెందుకు ఆనాడు టీడీపీలో రేవంత్ రెడ్డి ఉన్నప్పుడే నాటి సీఎం చంద్రబాబుపై నక్సల్స్ అలిపిరి వద్ద బాంబులు పేల్చి చంపాలని చూసింది నిజం కాదా? అజాత శత్రువు శ్రీపాదరావును చంపింది నిజం కాదా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చిట్టెం నర్సిరెడ్డి, రాగ్యానాయక్ ను చంపింది నక్సల్స్ కాదా? జాతీయ జెండా ఎగరేసినందుకు సామా జగన్మోహన్ రెడ్డిని కాల్చి చంపిన నక్సల్స్ నల్ల జెండాలు ఎగరేసి దేశద్రోహం చేయలేదా?

మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్థిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు. ఈ విషయంలో నక్సల్స్ ను హరగోపాల్, వరవరరావుసహా పౌరహక్కుల సంఘం నాయకులే నచ్చజెప్పాలి.

## క్రీడాకారులకు ప్రోత్సాహమే ధ్యేయంగా క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

హైదరాబాద్ పెన్ పవర్:క్రీడలకు విశాఖ నగరం ఎంతో అనుకూలమైనదని, క్రీడల అభివృద్ధికి జీవీఎంసీ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, క్రీడాకారులకు, క్రీడలకు తన సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తానని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి లోని మేయర్ స్వగృహంలో విశాఖ నగరానికి చెందిన 13 సంవత్సరాల అంతర్జాతీయ క్రీడాకారిణి శ్రీ సాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించినందుకు మేయర్ ఆమెను అభినందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం క్రీడలకు ఎంతో అనుకూలమైనదని ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో వారి ప్రతిభను చాటుకున్నారని అలాగే శ్రీసాహితి రోలర్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంత ఘనత సాధించి ప్రతిభ కనబరిచిన శ్రీసాహితి కు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని, జీవీఎంసీ తరపున సహాయ సహకారాలు క్రీడలకు అందిస్తానని,విద్యార్థులు నగరంలో ఉన్న క్రీడా సదుపాయాలను వినియోగించుకొని క్రీడల్లో రాణించి విశాఖ నగర కీర్తిని మరింత పెంచి నగరానికి ఘనతను సాధించి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని తెలిపారు.

## చెట్టు కూలి మహిళ దుర్మరణం

హైదరాబాద్ పెన్ పవర్: విశాఖ ఎంవిపి పోలీస్ స్టేషన్ పరి ధిలో చెట్టు కూలి మహిళ మృతి చెందింది. ఏ. ఎం. జి హాస్పి టల్ ఎదురుగా స్కూటీ మీద వెళ్తున్న మహిళపై చెట్టు ఒక్కసా రిగా కూలడంతో మహిళ అక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎంవిపి పోలీ సులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## శ్రీశైలం మల్లన్న ఆలయంలో హుండీలో చోరీ




హైదరాబాద్ పెన్ పవర్: శ్రీశైలం(శ్రీశైలం మల్లన్న ఆలయం హుండీ లో చోరీ జరిగింది. ఈనెల 1వతేదీన దర్శనం కోసం ఆలయానికి వచ్చిన స్థానికంగా నివసించే ఇద్దరు మైనర్ బాలురు, మల్లికార్జునస్వామి ఆలయం ప్రారంభంలో గల క్లాత్ హుండీని బ్లేడ్ తో కోసి డబ్బు తీస్తుండగా సీసీలో చూసి అధికారులు పట్టుకున్నారు. మైనర్ల దగ్గర 10,150 నగదు స్వాధీనం చేసుకొని ఆలయ ఈవో ఆదేశాలతో కేసు నమోదు చేసి గోప్యంగా శ్రీశైలం పోలీసులు విచారణ చేసారు. గత పది రోజులగా ఇద్దరు మైనర్లు దర్శనం పేరుతో క్యూలైన్ల లో ఆలయంలోకి ప్రవేశం చేసారు. చోరీ విషయమై విధుల్లో అలసత్వం వహించిన మల్లన్న ఆలయ సీనియర్ అసిస్టెంట్ ని సస్పెండ్ చేసే యోచనలో ఈవో శ్రీనివాసరావు వున్నట్లు సమాచారం. హుండీలో చోరీ ఇద్దరు మైనర్లు ఇద్దరు మేజర్లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్**

**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు కోసం పడిగాపులు కాస్తూ ఇప్పటికే ఐదుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని.. ఇవి సహజ మరణాలు కాదని.. ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని దుయ్యబట్టారు.పత్తి కొనుగోళ్లలో సీసీఐ అధికారులు రూ.3 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ఆరోపించారు. కేవలం 20 శాతం పత్తి రైతులకు మాత్రమే మద్దతు ధర లభించిందని, 80 శాతం పత్తిని బ్రోకర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు కొని సీసీఐకు ఎక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. సీసీఐ అధికారుల పట్ల వెంటనే సిబిఐ దర్యాప్తు చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయడంతో పాటు లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశాడు.సోమవారం ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యువరాజు మాట్లాడుతూ, దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారీగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని అన్నాడు.అందరికి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటులో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరాడు.కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని, ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశానంతరం,నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపాడు.అధ్యక్షులుగా చెరుపల్లి కొమరయ్య,కార్యదర్శిగా ఎండి అజీమ్,ఉపాధ్యక్షులుగా సలేంద్ర చేరాలు,కోశాధికారిగా గుండు స్వామి,కమిటీ సభ్యులుగా అన్నె బోయిన రాజు,జి సారయ్య,రాజు,మహేందర్,నరసయ్య,శ్రీను బద్రు,పాషా ఎన్నుకున్నామన్నారు.

# నవ్వడం నలభై విధాల మేలు

- ఆరోగ్యం, ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలి.
- దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు
- ఖనిలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవ వేడుకలు.
- కామెడీ స్కిట్స్ తో అలరించిన స్మైల్ ప్లీజ్ సభ్యులు.
- సర్వేశ్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్లో కేక్ కటింగ్.



**హైదరాబాద్ పెన్ పవర్:** నాడు నవ్వు నాలుగు విధాల చేటని అనే వారని, కానీ నేడు నవ్వడం నలభై విధాల మేలని, ఆరోగ్యంతోపాటు ఆనందాన్నిచ్చే హాస్యాన్ని అందరూ ఆస్వాదించాలనీ దుర్గా నగర్ కాలనీ హాస్యప్రియులు అన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని దుర్గానగర్ కాలనీ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ బృందం ఆదివారం రాత్రి 'హాస్య వల్లరి' కార్యక్రమంలో అందరినీ కడుపుబ్బా నవ్వించారు. ఈ సందర్భంగా దుర్గా నగర్ కాలనీ కమిటీ, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో మనిషికి మనిషికి మధ్య బాంధవ్యాలతో పాటు.. అందరూ ఒకచోట చేరి నవ్వడం కూడా కరువైందన్నారు. మొబైల్ ఫోన్లకు పూర్తిగా బానిసగామారి ఎదురెదురుగా ఉన్నా ఒకరినొకరు మాట్లాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ కాలంలో మన జీవన నడవడికతోనే హాస్యం పండేదని.. కానీ ఇప్పుడు సాటి మనిషి ఎదురైనప్పుడు పొడి పొడి మాటల పలకరింపుల పదాలతో నిత్యజీవితంలో హాస్యమే కరువైందని చెప్పుకొచ్చారు. ఇక్కడ హాస్యాన్ని అందరికీ పంచాలని స్మైల్ ప్లీజ్ లాంటి సంస్థలు ముందుకు వచ్చి లాఫింగ్ క్లబ్ ను ఏర్పాటు చేసి ప్రజలను హాస్యం వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని, వారికి అందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం స్మైల్ ప్లీజ్ అధ్యక్ష కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు కాసిపాక రాజమౌళి, తాళ్లపల్లి నారాయణ, మేజిక్ హరి ప్రదర్శించిన కామెడీ స్కిట్స్, సిహెచ్ ఉపేందర్ జోక్స్ సభికులను కడుపుబ్బ నవ్వించాయి. అంతకుముందు స్థానిక దుర్గా నగర్ లోని సర్వేశ్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్లో ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో లాఫింగ్ క్లబ్ సభ్యులు, గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మొగరం గట్టయ్య, బంగారి మల్లేష్, జంగపల్లి పోషం, దుర్గా నగర్ లేబోట్ కాలనీ గౌరవాధ్యక్షులు పీఎస్ అమరేందర్, అధ్యక్ష కార్యదర్శులు తూముల రాజేశ్వర్ రావు, జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు, కొల్లూరి శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ రావు, నాగేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పానుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేసిన డాక్టర్ బి రవి రాథోడ్

**మహబూబాబాద్ పెన్ పవర్:** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పానుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చు కోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు . స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచి యుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా హాస్పిటల్ యాజమాన్యానికి ఆదేశించడం జరిగిందని అన్నారు. ఫామ్ -ఎఫ్ , ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం బిఎఫ్, లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.